


www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం...

తెలుగు దిన పత్రిక

తెలంగాణ | శుక్రవారం, 23 డిసెంబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ పృధ్విరాజు | సంపుటి - 07, సంచిక-217 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


# దిగ్విజయ్ రాకతో సందడిగా గాంధీభవన్

## ఇరువర్గాలతోనూ చర్చించిన దిగ్విజయ్ సింగ్

సేవ్ కాంగ్రెస్ నేతలతో ముఖాముఖి చర్చలు

పార్టీలో పరిస్థితులుపై ఆరా తీస్తున్న డిగ్గీరాజా


అన్ని విషయాలు చెప్పామన్న పలువురు నేతలు

**హైదరాబాద్,డిసెంబర్22(సమసమాజం):** తెలంగాణ కాంగ్రెస్ లోని విబేధాలకు చెక్ పెట్టేందుకు రంగంలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత,హైకమాండ్ దూత దిగ్విజయ్ సింగ్ దిగ్విజయ్ సంగ్ ఒక్కొక్కరితో భేటీ అవుతున్నారు. వారితో చర్చిస్తున్నారు. గాంధీభవన్‌లో ఫేస్ టు ఫేస్ మీటింగ్‌లు కొనసాగిస్తున్నారు. రేవంత్ రెడ్డి.. టీపీసీసీ సీనియర్ నేతల మధ్య నెలకొన్న గొడవలకు చెక్ పెట్టేందుకు దిగ్విజయ్ పూర్తి డేటా కలెక్ట్ చేస్తున్నారు. సేవ్ కాంగ్రెస్ వాదులతో, మిగిలిన



2లో

# కొత్త వేరియంట్‌తో ప్రభుత్వం అప్రమత్తం



## కోవిడ్ నిబంధనలు పాటించాలని నిపుణలు హెచ్చరిక

సింగిల్ డిజట్‌లోనే నమోదవుతున్న కరోనా కేసులు

**హైదరాబాద్,డిసెంబర్22(సమసమాజం):** ప్రపంచ వ్యాప్తంగా కరోనా కొత్త వేరియంట్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. అలాగే కేంద్రం హెచ్చరికలతో తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తం అయ్యింది. ప్రజలు మళ్లీ కోవిడ్ నిబంధనలు పాటించాలని, మాస్కులు ధరించాలని నిపుణులు సూచిస్తున్నారు. చైనా, అమెరికాతో సహా వివిధ దేశాల్లో కోవిడ్ కేసులు అకస్మాత్తుగా పెరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణలోని ఇతర జిల్లాల్లో చాలా మంది ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ప్రారంభించారు. ప్రస్తుతానికి అయితే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న కోవిడ్ బులిటెన్ ప్రకారం కరోనా కేసుల్లో పెరుగుదల లేకపోవడంతో ప్రజలు ఆందోళన

3లో

# కరోనా కొత్త వేరియంట్‌తో తమిళనాడు అప్రమత్తం

అధికారులతో సమీక్షించిన సిఎం స్టాలిన్



**చెన్నై,డిసెంబర్22(సమసమాజం):** చైనాలో కరోనా మహమ్మారి విజృంభిస్తుండటం, ఒమిక్రాన్ బీఎఫ్-7 వేరియంట్ కరోనా వైరసే అందుకు కారణమని వైద్య పరీక్షల్లో తేలడంతో కేంద్రం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ వేరియంట్ బుధవారం గుజరాత్‌లో ఇద్దరిలో, ఒడిశాలో ఒకరిలో కనిపించడంతో కేంద్ర సర్కారు అప్రమత్తమై, రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆ రాష్ట్ర ఆరోగ్యమంత్రి ఎంఏ సుబ్రమణియన్, ఆరోగ్యశాఖ

3లో

# నేడు రాష్ట్రవ్యాప్తంగా రైతు మహాధర్నా

బిజెపి విధానాలపై బిఆర్ఎస్ పోరుబాట

కార్పోరేట్లకు దోచిపెడుతున్న మోడీ సర్కార్

రైతులను పట్టించుకోకపోవడం దారుణం

ధర్నాను విజయవంతం చేయాలని కవిత పిలుపు



**నిజామాబాద్,డిసెంబర్22(సమసమాజం):** రాష్ట్ర వ్యాప్తంగా రైతు మహాధర్నాకు బిఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చేపడుతున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ ధర్నాలో రైతన్నలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని ఆమె ఘాటుగా విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం పోరాటాలతోనే తలొగ్గుతదని..అందుకే నేటి ధర్నాతో మన సత్తా ఏంటో చూపిద్దామన్నారు. కార్పోరెట్లు దోచుకుని దేశం దాటిపోతున్నారని ఆరోపించారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే వాళ్లందరినీ వెనక్కి తీసుకురావాలని డిమాండ్ చేశారు. పాలు, పెరుగుపై పన్ను విధించడమేనా? బీజేపీ పాలన అని ప్రశ్నించారు. నరేగాను వ్యవసాయానికి అనుబంధం చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంతో అనుబంధం చేయాలన్నారు. కేంద్రం కార్పోరెట్లకు వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. కానీ రైతులను ఆదుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు.

2లో

# ట్రంప్‌కు లేని ఆంక్షలు రాహుల్‌కే ఎందుకు?




కరోనా హెచ్చరికల్లో ఏమిటీ దౌర్భాగ్యం

సామ్నా సంపాదకీయంలో ఘాటు విమర్శలు

**ముంబై, డిసెంబర్ 22 (సమ సమాజం):** భారత్ జోడో యాత్రను నిలిపివేయాలంటూ కేంద్ర ఆరోగ్య శాఖ జారీ చేసిన ఆదేశాలపై ఉద్ధవ్ ధాకరేకి చెందిన శివసేన వర్గం ఘాటుగా స్పందించింది. రాహుల్ భారత్ జోడో యాత్రను నిలిపివేసేందుకు కేంద్రం కరోనా వైరస్‌ను ప్రయోగించిందని ఎద్దేవా చేశారు. చట్టం ద్వారా, కుట్రతో భారత్ జోడో యాత్రను అడ్డుకోలేక కేంద్ర ప్రభుత్వం కరోనా వైరస్‌ను విడుదల చేసినట్లు కనిపి స్తోందని ధాకరేకి చెందిన శివసేన

2లో

# విద్యారంగ సమస్యలపై ఎబివిపి ఆందోళన

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం



**హైదరాబాద్,డిసెంబర్22(సమసమాజం):** విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు, ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా

2లో



## విమానాశ్రయాల్లో మళ్లీ కరోనా పరీక్షలు

**న్యూఢిల్లీ,డిసెంబర్22(సమసమాజం):** ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో కరోనా కేసులు విజృంభిస్తున్నాయి. చైనాలో మళ్లీ కేసుల సంఖ్యాందోళన కలిగించేదిగా ఉంది. దేశంలో కూడా ఒమిక్రాన్ కొత్త వేరియంట్ బి.ఎఫ్.7 కేసులు వెలుగుచూడటంతో కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం నుండి దేశంలోని అన్ని విమానాశ్రయా ల్లోనూ కరోనా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించింది.

3లో

# శ్రీనివాసరావు అవినీతిని బయటపెడతాం

ఎమ్మెల్యే టిక్కెట్ కోసం నాటకాలు: బండి



**కరీంనగర్,డిసెంబర్22(సమసమాజం):** వైద్యశాఖను చూసుకునే అధికారికి కనీస తెలివి లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. ఎమ్మెల్యే టికెట్ కోసం మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. శ్రీనివాస్ రావు అవినీతిని రుజువు చేసి చూపిస్తామని చెప్పారు. తెలంగాణ స్టేట్ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు పెద్ద అవినీతి పరుడు అని విమర్శించారు. 'ప్రజలను ఓ మతానికి చెందిన దేవుడు కాపాడారట. మరి ఆ దేవుడు ఉన్న దేశానికే పో ఎందుకు ఇక్కడ బతకడం' అని వ్యాఖ్యానించారు. ఓ మతానికి కొమ్ముకాసే

2లో

# బిజెపి మత రాజకీయాలను తిప్పికొట్టాలి

క్రిస్మస్ గిఫ్టులను అందచేసిన మంత్రి ఎర్రబెల్లి




**వరంగల్,డిసెంబర్22(సమసమాజం):** మతం పేరుతో రాజకీయాలు చేసే వారిని నమ్మవద్దని, వారికి దేవుడి మీద ప్రేమ కంటే రాజకీయంపైనే ఎక్కువ మక్కువ ఉంటుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బిజెపి మత రాజకీయాలను తిప్పి కొట్టాలన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా రాయపర్తి చర్చిలో ప్రభుత్వం తరుపున గిఫ్ట్ ప్యాక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. మంత్రి

2లో

# కాంగ్రెస్ వార్ రూమ్‌సిబ్బందికి ఊరట

## విచారణపై స్టే విధించిన హైకోర్టు



**హైదరాబాద్,డిసెంబర్22(సమసమాజం):** కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు వార్ రూప్ సిబ్బందికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. తదుపరి విచారణపై స్టే విధిస్తూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నోటీసులపై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతోపాటు తదుపరి విచారణను నేటికి వాయిదా వేసింది. కాంగ్రెస్ సోషల్ మీడియా వార్ రూమ్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహించి ముగ్గురు సిబ్బందిని అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. హైదరాబాద్ నగర పోలీసు సైబర్ క్రైమ్ విభాగం తనిఖీల అనంతరం కాంగ్రెస్ సోషల్ మీడియా వార్‌రూమ్ సిబ్బంది మోండా శ్రీ ప్రతాప్, శశాంక్ కాకినేని, ఇషాంత్ శర్మలకు జారీ చేసిన సీఆర్‌పీసీ 41ఏ నోటీసులు జారీ చేసింది. కాగా.. పోలీసులు జారీ చేసిన నోటీసులకు

2లో

# వెన్నుపూసలేని తెలంగాణ బిజెపి నేతలు



- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ పోయినా మాట్లాడరా
- మండిపడ్డ మంత్రి కెటిఆర్ కల్లాల నిర్మాణంపై దుష్ప్రచారం
- కేంద్రం తీరుకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళన
- పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన కెటిఆర్

**హైదరాబాద్,డిసెంబర్22(సమసమాజం):** తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఆ పార్టీకి చెందిన కేంద్ర మంత్రిపై .. రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీని తీసుకురావడంలో రాష్ట్రానికి చెందిన బీజేపీ నేతలు విఫలం అయినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రానికి కోచ్ ఫ్యాక్టరీ వాగ్దానం చేశారని, కానీ బీజేపీ నేతలు ఆ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడంలో సక్సెస్ కాలేకపోతున్నారని విమర్శించారు. ఇతర ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీలను కేటాయిస్తుంటే, మరెందుకు మన రాష్ట్రానికి ఆ నేతలు కోచ్ ఫ్యాక్టరీని తీసుకురాలేకపోతున్నట్లు ఆయన ప్రశ్నించారు. అస్సాం రాష్ట్రానికి కోచ్ ఫ్యాక్టరీని రైల్వే శాఖ

2లో

# నాబార్డు సహకారం మరువలేనిది

ఎన్నో అభివృద్ధి పనులకు ఆర్థిక తోడ్పాటు


గోదాంల నిర్మాణంతో ధాన్యం నిల్వకు అవకాశం

నాబార్డ్ సమావేశంలో మంత్రి హరీష్ రావు వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్22(సమసమాజం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నాబార్డు అందిస్తున్న సహకారానికి ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ అమీర్‌పేటలో నాబార్డ్ ఆధ్వర్యంలో స్టేట్ క్రెడిట్ సెమినార్ కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావు, సీఎస్ సోమేశ్‌కుమార్, ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్ రామకృష్ణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2023-24 నాబార్డ్ క్రెడిట్ ప్లాన్ అవిష్కరించినందుకు అభినందనలు తెలిపారు. నాబార్డు అందిస్తున్న సహకారంతోనే ఎంతో వృద్ధి సాధ్యమైందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. గోదాముల నిర్మాణం, చెరువుల పూడికతీత కార్యక్రమాలకు ఎంతగానో ఉపయోగ పడిందన్నారు. సీఎం కేసీఆర్ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నారన్నారు. దేశంలో ఆయిల్ పామ్‌ను భారీగా దిగుమతి చేసుకుంటున్నామని.. ఆయిల్ పామ్‌కు నాబార్డు సహకారం కావాలని కోరారు. ఆయిల్ పామ్‌తో రైతులకు మంచి ఆదాయం వస్తుందని, 8లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలని సీఎం కేసీఆర్ తెలిపారన్నారు. రైతులు ఈ పంటను సాగు చేసేలా ప్రోత్సహించాలని కోరారు. వరిసాగు రాష్ట్రంలో భారీగా పెరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి ఏంది అంటే ఇతర రాష్ట్రాల నుంచి మగ కూలీలు వచ్చి ఇక్కడ నాట్లు వేస్తున్నారన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటు చేశామని, పారిశ్రామిక వేత్తలకు భూములు ఇస్తున్నామని, దీంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్లకు నాబార్డు ప్రోత్సహం అందించాలన్నారు. సీఎస్ సోమేశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ దార్శనికతతో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో గోదాంల నిర్మాణానికి నాబార్డు అండగా నిలిచిందని, దాంతో రాష్ట్రంలో గోదాముల నిర్మాణం పూర్తి చేశామన్నారు. గోదాముల నిర్మాణంతో రెండుకోట్ల టన్నుల వరిధాన్యం నిల్వ చేయడంతో పాటు మందుబస్తాలను నిల్వ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మిషన్ కాకతీయ, ఇరిగేషన్ ప్రాజెక్టులకు నాబార్డుతో కలిసి పని చేశామని, మంచి పలితాలు వచ్చాయన్నారు. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులైన డ్రిప్ ఇరిగేషన్, స్పిం÷-రక్లర్ రైతులకు సబ్సిడీని ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో 46వేల చెరువులు ఉన్నాయని, 46వేల చెరువుల కింద 26 లక్షల ఎకరాల సాగు అయ్యేది కానీ.. ఉమ్మడి రాష్ట్రంలో 9 లక్షల ఎకరాలకు పడిపోయింది రాష్ట్రం వచ్చాక మళ్ళీ సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. తెలంగాణ అనేక పథకాలను ఇవాళ కేంద్రం కాపీ కొడుతోందన్నారు. మిషన్ కాకతీయ పథకంతో అనేక అద్భుతాలు చూశామని, రైతులకు నేరుగా డబ్బులు ఇచ్చే పథకం రైతుబంధు అమలు చేస్తున్నది ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ, సీఎం కేసీఆర్ మాత్రమేనన్నారు. ఈ నెల 28 నుంచి పదో విడుతలో రైతుల ఖాతాల్లో రైతుబంధు సాయం జమ చేయనున్నట్లు చెప్పారు. కరోనా వచ్చిన సమయంలో జీతాలు ఆపినా రైతుబంధు మాత్రం ఆపలేదన్నారు. ఈ పథకాన్ని కేంద్రం కాపీ కొట్టి పీఎం కిసాన్ పేరుతో అమలు చేస్తుందన్నారు. వ్యవసాయరంగంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిందని, తద్వారా ఇవాళ దేశంలో ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు. జీఎస్ డీపీలో వ్యవసాయంరంగం వాటా 19శాతమని, రాష్ట్ర వ్యవసాయ వృద్ధి రేటు 10శాతం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ వృద్ధి రేటు 3శాతమేనని అన్నారు.

# కొత్త వేరియంట్‌తో పభ్రుత్వం అపమ్రత్తం



(మొదటి పేజి తరువాయి) చెందాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రోజువారీ కోవిడ్ కేసుల సంఖ్య సింగిల్ డిజిట్‌లోనే ఉంది. డిసెంబర్ 20వ తేదీన రాష్ట్రంలో ఐదు కేసులు మాత్రమే నమోదయ్యాయి. వీరిలో నలుగురు హైదరాబాద్‌కు చెందిన వారే. గత వారం రోజుల్లో హైదరాబాద్‌లో 24 కోవిడ్ కేసులు నమోదు కాగా నిజామాబాద్‌లో మూడు, రంగారెడ్డిలో 2, మహబూబ్‌నగర్‌లో ఒకటి, ఖమ్మంలో 1, నిజామాబాద్‌లో 1, కామారెడ్డి 1, హనుమకొండ 1, ఆదిలాబాద్‌లో 1 కేసులు నమోదయ్యాయి. డిసెంబర్ 20 నాటికి తెలంగాణలో కోవిడ్ కేసుల సంఖ్య 34 కాగా, రికవరీ రేటు 99.51 శాతంగా ఉంది. మరోవైపు కేంద్రప్రభుత్వం కొవిడ్ నియంత్రణకు అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను తీసుకుంటోంది. ఇప్పటికిప్పుడు ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తగిన జాగ్రత్తలు, కోవిడ్ ప్రొటోకాల్ పాటించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సూచిస్తుంది. తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని వైద్య, ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కరోనా కొత్త వేరియంట్ చైనా, అమెరికా, జపాన్, దక్షిణకొరియా దేశాలను భయపెడుతున్న క్రమంలో దేశంలోనూ ఈ కేసులపై అలజడి మొదలైంది. ఇప్పటికే విమానాశ్రయాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. విదేశాల నుంచి వస్తున్న ప్రయాణికులకు ర్యాండమ్‌గా కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. దేశంలోని ప్రధాన విమానశ్రయాలైన ఢిల్లీ, ముంబయి, కొల్‌కత్తా, చెన్నై, బెంగళూరుతో పాటు.. హైదరాబాద్ విమానశ్రయాల్లో హై అలర్ట్ ప్రకటించారు. విదేశాల నుంచి వచ్చేవారిలోనే కొత్త వేరియంట్ కేసులు బయటపడుతుండటంతో ముఖ్యంగా గత కొద్దిరోజులుగా విదేశాల నుంచి వచ్చిన వారి జాబితా సేకరించి.. వారిలో ఆరోగ్య లక్షణాలు ఆధారంగా పరీక్షలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. కరోనా లక్షణాలు ఉన్నవారు హోమ్ క్వారంటైన్‌లో ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయితే నమూనాలను జీనోమ్ సీక్వెన్స్‌కి పంపించనున్నారు. మరోవైపు కేందప్రభుత్వం ఇప్పటికే అప్రమత్తంగా ఉండాలంటూ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కరోనా నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించింది. మరోవైపు ప్రజలంతా కోవిడ్ నిబంధనలు పాటించాలని కోరుతోంది.

## శాసనసభలో బిఆర్ఎస్‌గా మారిన టిఆర్ఎస్

బులిటెన్ జారీచేసిన అసెంబ్లీ సెక్రటేరియట్

**హైదరాబాద్,డిసెంబర్22(సమసమాజం):** తెలంగాణ శాసనసభలో టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ భారత రాష్ట్ర సమితి గా మార్చారు. శాసనసభ, మండలిలో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మారుస్తూ బులెటిన్ జారీ అయింది. టీఆర్ఎస్ఎల్పీ ఇక నుంచి బీఆర్ఎస్ఎల్పీగా కార్యకలాపాలు నిర్వహించనుంది. టీఆర్ఎస్‌ను భారత్ రాష్ట్ర సమితిగా మారుస్తూ కేంద్ర ఎన్నికల సంఘం డిసెంబర్ 8వ తేదీన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ఎన్నికల సంఘం ఆమోదం తెలిపింది. పార్టీ మార్పునకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి కేసీఆర్‌కు అధికారికంగా లేఖ అందింది. ఆ మరుసటి రోజే తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇక దేశ రాజధాని ఢిల్లీలోనూ ఈ నెల 14వ తేదీన బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించిన విషయం విదితమే.

## కరోనా కొత్త వేరియంట్‌తో తమిళనాడు అప్రమత్తం

(మొదటి పేజి తరువాయి) కార్యదర్శి, ఇతర అధికారులతో భేటీ అయ్యారు. తమిళనాడు రాజధాని చెన్నైలోని సెక్రటేరియట్‌లో ఈ సమావేశం జరిగింది. కరోనా నియమ నిబంధనలు, మహమ్మారి కట్టడికి రాష్ట్రంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అందరూ మాస్కులు ధరించడం, శానిటైజర్ వినియోగించడం, సామాజిక దూరం పాటించడం లాంటి ప్రధాన కొవిడ్ నియమాలను తప్పనిసరి చేయాలని ఆ సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం.

## విమానాశ్రయాల్లో మళ్లీ కరోనా పరీక్షలు




(మొదటి పేజి తరువాయి) విదేశాల నుండి వచ్చే ప్రయాణికుల నుండి రాండమ్‌గా నమూనాలను సేకరించి వాటిని జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపేలా ఏర్పాట్లు చేయాలని పేర్కొంది. బెంగళూరు సహా దేశంలోని అన్ని విమానాశ్రయాల్లోనూ ఇప్పటికే స్క్రీనింగ్ టెస్టులు ప్రారంభమయ్యాయి. రద్దీగా ఉండే ప్రదేశాలతో పాటు విమానాశ్రయాల్లోనూ మాస్కులు ధరించాలని కేంద్రం ఆదేశించింది. అయితే కరోనా కొత్త వేరియంట్‌తో భయాపడాల్సిన పనిలేదని సీరం ఇన్‌స్టిట్యూట్ సిఇఒ అదర్‌పూనావాలా పేర్కొన్న సంగతి తెలిసిందే. కేంద్రం సూచించిన విధంగా కరోనా జాగ్రత్తలు పాటించాలని స్పష్టంచేశారు. ప్రతివారం కరోనా సమీక్ష సమావేశాలు నిర్వహించి పరిస్థితిని నిశితంగా గమనిస్తామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ పేర్కొన్నారు.

# అన్ని మతాలను గౌరవిస్తున్న ప్రభుత్వం

వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి,డిసెంబర్22(సమ సమాజం):** రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవించి, అందరిని ఆదరిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన క్రిస్మస్ విందుకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాతో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్లకు గిఫ్ట్ ప్యాక్‌లు, దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ప్రతి క్రిస్టియన్ క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. క్రిస్టియన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రైస్త్రవులందరికీ మంత్రి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ.. క్రిస్టియన్ కమిటీ భవనం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసి, మునిసిపాలిటీ నుండి ఏర్పాటు చేయటం జరుగుతుందని ఆమె తెలిపారు. గత సంవత్సరం కరోనా ఉన్నప్పటికీ ప్రభుత్వం అన్ని మతాలకు చెందిన నిరుపేదలకు బతుకమ్మ చీరల పంపిణీ, ముస్లింలకు, క్రిస్టియన్లకు గిఫ్ట్ ప్యాక్‌లు, దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం క్రిస్టియన్‌లకు వసతి గృహాలను ఏర్పాటు చేసిందన్నారు. జీసస్ ప్రతి ఒక్కరికీ సహాయం చేయాలని, ప్రేమ, కరుణ కలిగి ఉండాలని చెప్పటం జరిగిందని ఆమె తెలిపారు. ఆయన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, చిన్నారులకు, భావితరాలకు మంచిని పెంచే విధంగా వారిని తీర్చిదిద్దాలని ఆమె సూచించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి, విందులో పాల్గొన్నారు.

## వలసవాదులు అనడం బాధ కలిగించింది

మరోమారు ఆవేదన చెందిన సీతక్క



**హైదరాబాద్,డిసెంబర్22(సమ సమాజం):** వలసవాదులు అనే పదం వాడటం చాలా బాధ కలిగించిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పదం ఎందుకు వాడారో వాళ్లకే తెలియాలని అన్నారు. సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ మాట్లాడాక కాంగ్రెస్‌లో మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తనకు చాలా స్పేస్ ఇచ్చిందని సీతక్క తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్‌లో పంచాయితీ ముదిరి పాకాన పడింది. టీపీసీసీ నూతన కమిటీల్లో టీడీపీ నుంచి వచ్చినవారికే ప్రాధాన్యం ఇచ్చారన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితర సీనియర్ నేతల ఆరోపణలపై రేవంత్‌రెడ్డి వర్గం తీవ్రంగా స్పందించింది. సీతక్క సహా టీడీపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన 12 మంది నేతలు పీసీసీ కమిటీల్లో తమ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణ కాంగ్రెస్‌లో ఉన్న అంతర్గత కలహాలను చక్కదిద్దేందుకు ఏఐసీసీ పరిశీలకుడిగా నియమితుడైన సీనియర్ నేత దిగ్విజయ్‌సింగ్ తన కార్యాచరణ మొదలుపెట్టారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఆయన గురు, శుక్రవారంలో అసంతృప్తి నేతలతో సమావేశమయ్యారు. అసంతృప్త నేతలతోపాటు రేవంత్ వర్గం నేతలతో కూడా దిగ్విజయ్ మాట్లాడనున్నారు. గాంధీభవన్‌కు వచ్చిన సీతక్క తన మనసులో మాటను బయట పెట్టారు.

## కరీంనగర్‌లో ఎబివిపి మహాధర్నా

ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్




**కరీంనగర్,డిసెంబర్22(సమ సమాజం):** తెలంగాణ వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ నేతలు మహాధర్నా నిర్వహించారు. కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ వద్ద మహాధర్నాలో ఉస్మానియా ఏబీవీపీ నేత శ్రీహరి పాల్గొన్నారు. విద్యారంగ పరిరక్షణ కోసం విద్యార్థి ఉద్యమం చేపట్టామని ఏబీవీపీ నేతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా విద్యారంగాన్ని కనీసం పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. కేజీ నుండి పిజి వరకు ఉచిత విద్య అందిస్తామని ప్రగల్బాలు పలికిన సీఎం.. నేడు రాష్ట్రంలో విద్యారంగాన్ని గాలికి వదిలేశారని ఏబీవీపీ నేతలు ఆరోపించారు. పాఠశాల నుండి యూనివర్సిటీ స్థాయి వరకు కనీస మాలిక వసతులు కల్పించలేననటువంటి దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందని అన్నారు. వెంటనే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రూ. 2,200 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్‌ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రైతులను దారుణంగా మోసం చేస్తున్న కేంద్రం

రైతు వ్యతిరేక విధానాలపై సామాన్యులు కదలాలి

నేటి రాష్ట్రవ్యాప్త ధర్నాకు రైతన్నలు కదలిరావాలి

మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పిలుపు



**నిర్మల్, డిసెంబర్ 22 (సమ సమాజం):** రైతుల పట్ల కేంద్ర వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. కేంద్ర రైతు వ్యతిరేక విధానాలపై రైతులు, సామాన్య ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. కల్లాల నిర్మాణం పూర్తయ్యాక, వ్యవసాయ కల్లాలకు ఉపాధి హమీ నిధులు ఇవ్వమని చెప్పడం సరికాదని, వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు నష్టం చేసేలా కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని బీర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రైతన్నల కోసం సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కేంద్రం అవలంబిస్తున్న రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో చేపట్టే ధర్నా కార్యక్రమాల్లో రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తులన పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్రం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా వ్యవహరిస్తూ.. వివక్ష చూపుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. జాతీయ ఉపాధి హమీ పథకం కింద నిర్మించిన కల్లాలకు నిధులు ఇవ్వకుండా మోకాలడ్డుతుందని కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే కల్లాలు వ్యవసాయంలో భాగంకాదని వక్రభాష్యాలు చెప్పి రైతన్నలను, వ్యవసాయ కూలీల పొట్టకొడుతుందని మండిపడ్డారు. రైతన్నలు ఆర్థికంగా బలోపేతం కావాలని సీయం కేసీఆర్ ఎన్నో రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే.. కేంద్ర ప్రభుత్వం మాత్రం దేశంలోనే అతిపెద్దదైన వ్యవసాయాన్ని రంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకునేలా కేంద్రానికి ఒక విధానమే లేదని విమర్శించారు.

## మన ఊరు మనబడి కార్యక్రమం... ప్రచార ఆర్భాటంగానే మిగిలిపోయింది : ఇందిరా శోభన్



**హైదరాబాద్,డిసెంబర్22(సమ సమాజం):** ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యురాలు ఇందిరా శోభన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యను గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా విద్యారంగంపై కేటాయించే బడ్జెట్ జీతభత్యాలకే సరిపోతుందని పాఠశాల విద్య అభివృద్ధికి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనలో నయా పైసా కేటాయింపు చేయలేదని దానివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొంచెం స్థిరమైన ఆదాయం ఉన్న తల్లిదండ్రులు ప్రైవేటు ఇంగ్లీష్ మీడియం బడులకు తమ పిల్లలను పంపిస్తున్నారని, ప్రైవేట్ స్కూల్, కాలేజ్‌లలో ఫీజులు కట్టలేకపోతున్నారో వారు ప్రభుత్వ బడులకు వస్తున్నారని వారికి కూడా సరైన సదుపాయాలు కల్పించలేక ప్రభుత్వం విఫలమైతున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మొదలుపెట్టిన " మన ఊరు మనబడి" కార్యక్రమం ప్రచార ఆర్భాటంగానే మిగిలిపోయిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నున్న 26,065 గవర్నమెంట్ స్కూల్ లను 7289.54 cr కోట్లతో మూడు విడతల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దానిని మొదటి విడతలు 9123 బడులను 3497.62 కోట్లతో పనులు చేపడతామని ఫిబ్రవరిలో జీవో రిలీజ్ చేశారు అయితే ఇంతవరకు అతిగతి లేకుండా ఉన్నదని వారు ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని నిలదీశారు, ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి గతంలో అన్న విషయాలని వారికి గుర్తు చేస్తు ఒక బిడ్డకు ప్రభుత్వ విద్యకు అయ్యే ఖర్చు ?1,20,000 KCR ప్రగల్భాల పలికారని, ముఖ్యమంత్రి మనవడు ఏడ చదువుతాడు ఏం తింటాడో ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులు కూడా గదే తింటారు అని చెప్పిండనీ కానీ ప్రస్తుత పరిస్థితి చూస్తే ప్రభుత్వ బళ్లో పిల్లలకు టాయిలెట్లు లేక మెన్సెస్ వస్తే ఎట్లా అన్న భయంతో టాబ్లెట్ వేసుకుంటున్నామని సరూర్నగర్ కళాశాల విద్యార్థులు అనడం ప్రభుత్వ విద్య మౌలిక సదుపాయాలలో ఉన్న దీనమైన స్థితి తెలియజేస్తున్నదని వారు అన్నారు, ఈరోజు ఆదిలాబాద్ జిల్లాలో మైలారం విద్యార్థులు బాత్రూం వస్తాదేమో అని వాటర్ తాగట్లేదని చైర్మన్ కి చెప్పిన విషయం.... వింటుంటే ఒక తల్లిగా నా మనసు చలించి పోయిందనీ ఆవేదన వ్యక్తం చేశారు, సభ్య సమాజం తలదించుకునే పరిస్థితి దాపురించిందని ప్రభుత్వాన్ని విమర్శించారు, ఒకవైపు ముఖ్యమంత్రికి బుల్లెట్ ప్రూఫ్ బాత్రూం కట్టుకుంటారు. 9 కోట్లతో బుల్లెట్ ప్రూఫ్ సెక్రటేరియట్ కట్టుకుంటారు మా పిల్లలకు కాళ్లకు కృత్యాలు తీర్చుకోవడానికి కనీస సదుపాయాలు లేకుండా మరి టాక్స్ కట్టిన మాకు మా బిడ్డలకు మాత్రము నరకం చూపిస్తున్నారని, బంగారు తెలంగాణలో పిల్లల భవిష్యత్తు ఆగం ఆగమాగం చేస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు, ఢిల్లీలో కేజ్రీవాల్ విద్యకు 26% కేటాయిస్తే తెలంగాణ ప్రభుత్వం ఆరు శాతం కేటాయిస్తుందని కేటాయింపులు ఖర్చులు చూస్తేనే తెలుస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వానికి పాఠశాలపై విద్యపై ఉన్న చిత్త శుద్ధి ఏమిటో, ఏతుల మాటలు బంద్ చేసి ప్రజలకు ఏం కావాలో చూసి తక్షణం చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, దాతల దగ్గర కూడా స్కూలు బాగు చేస్తామని వసూలు చేసి ఏం చేశారనీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వరుసగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సంఘటనలను ఇందిరా శోభన్ గారు ఉదహరించారు: 15 జూలై 2022 బాసర ట్రిపుల్ ఐటీ లో 500 మందికి అస్వస్థత జులై 4 2022 నిర్మల్ బైంసా కేజీబీవీ కస్తూరిబా విద్యార్థులకు అస్వస్థత జులై 29 2022 మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ విద్యార్థుల అస్వస్థత జులై 27 2022 సిద్దిపేట మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల అస్వస్థత జూన్ ఏడు 2022 అదిలాబాద్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల అస్వస్థత జూన్ 22 2022 మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ 8వ తరగతి విద్యార్థి మృతి మార్చి 12 2022 ఆదిలాబాద్ కొలం విద్యార్థుల అస్వస్థత డిసెంబర్ 18 2022 హైదరాబాద్ జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వ బడి విద్యార్థి టాయిలెట్ కోసం బయటకు వెళ్లి చెరువులో పడి మృతి....ఢిల్లీ పోయి ముఖ్యమంత్రి కేసీఆర్ కేజ్రీవాల్ ప్రభుత్వ బడులు చూసి ఏం నేర్చుకున్నారు తెలిపాలని ఇక్కడ ప్రభుత్వ పాఠశాలలో ఏం మౌలిక సౌకర్యాలు కల్పించారని ఇక్కడి ఉపాధ్యాయులకు ఏ శిక్షణా కార్యక్రమానికి పంపించారని తెలపాలని ఇందిరా శోభన్ డిమాండ్ చేశారు మరియు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలపై శ్రద్ధ వహించి అభివృద్ధి కార్యక్రమం వెంటనే చేపట్టాలని రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తున్నారని లేనియెడల ఆమారిని పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యపై ఉద్యమం చేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యురాలు ఇందిరా శోభన్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# పాలమూరు-రంగారెడ్డిపై ఎపి కేసు

900కోట్ల భారీ జరిమానా విధించిన ఎన్జీటి

**హైదరాబాద్,డిసెంబర్22(సమ సమాజం):** పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ 900 కోట్ల రూపాయల భారీ జరిమానా వేసింది. పర్యావరణ అనుమతులు తీసుకోకుండా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగిస్తూ.. కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్నారని ఏపీ ప్రభుత్వం పిటిషన్ వేసింది. దీనిపై విచారించిన చెన్నై ఎన్‌జిటి పర్యావరణ అనుమతులు లేకుండా ప్రాజెక్టు నిర్మించినందుకు రూ. 300 కోట్ల జరిమానాను విధించింది. అలాగే పర్యావరణ నష్టపరిహారానికి రూ. 528 కోట్లు జరిమానా వేసింది. అటు దిండి ప్రాజెక్టులో పర్యావరణ నష్టపరిహారానికి రూ. 92.8 కోట్ల జరిమానా వేసింది. ఈ జరిమానాలన్ని మూడు నెలల్లో చెల్లించాలని ఆదేశించింది. జరిమానా మొత్తాన్ని కృష్ణా రివర్ మెనేజ్ మెంట్ బోర్డు దగ్గర జమ చేయాలని ఎన్జీటీ ఆదేశించింది. ఇక పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యవేక్షణకు కేంద్ర ప్రభుత్వ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించింది.







## ఆస్కార్

## బరిలో నాటు నాటు పాట

ఆర్ఆర్ఆర్ చిత్రంలో ఎన్టీఆర్, రామ్‌చరణ్ డ్యాన్స్‌ను ప్రపంచవ్యాప్తంగా ఉన్న మూవీ లవర్స్ ఎంతగా ఇష్టపడతారో చెప్పేందుకు ఈ ఒక్క పాట చాలు. గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద తెలుగు సినిమా రేంజ్ ఏంటో మరోసారి చూపించింది ఆర్ఆర్ఆర్. ఈ సినిమాలోని నాటు నాటు పాట వరల్డ్‌వైడ్‌గా మార్మోగిపోయింది. సాంగ్ ప్రోమో విడుదలైనప్పటి నుంచి ఇప్పటికీ.. ఎప్పటికీ కూడా ఈ పాట టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. చంద్రబోస్ రాసిన నాటు నాటు పాటను ఎంఎం కీరవాణి కంపోజ్ చేయగా.. కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ పాడారు. పక్కా ఊరమాస్ స్టెప్పులతో స్టార్ హీరోలు రాంచరణ్, జూనియర్ ఎన్టీఆర్ అదిరిపోయే డ్యాన్స్ చేసి గ్లోబల్ బాక్సాఫీస్ దుమ్ము దులిపేశారు. ఈ పాటపై డబ్ స్మాష్ వీడియోలు ఎన్ని వచ్చాయో చెప్పడం కష్టమే. ఇక ఈ సాంగ్‌లో ఉక్రెయిన్ భామ ఒలీవియా మొర్రీస్ కూడా నాటు నాటుగా ఇరగదీసే స్టెప్పులేస్తూ ప్రేక్షకులతో ఈలలు వేయించిందంటే క్రేజ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 95వ ఆస్కార్ అవార్డ్స్ నామినేషన్స్‌లో షార్ట్‌లిస్ట్ జాబితాలో ఆర్ఆర్ఆర్ చోటుదక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ జాబితాలో ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆర్ఆర్ఆర్‌లోని 'నాటు నాటు' పాటకు స్థానం దక్కింది.ఆస్కార్‌కు పోటీపడుతున్న మొత్తం 81 ట్యూన్స్ నుంచి 15 పాటలను షార్ట్ లిస్ట్ చేశారు. ఈ పాటల్లో నాటు నాటుతోపాటు అవతార్-2లోని నథింగ్ ఈ లాస్ట్, బ్లాక్ పాంథర్‌లోని లిఫ్ట్ మీ అప్, టాప్ గన్ సినిమాలోని హోల్డ్ మై హాండ్ ఉన్నాయి. ఈ 15 సినిమాల్లో ఐదు మూవీస్‌ను జనవరిలో ఆస్కార్‌కు నామినేట్ చేస్తారు. కాగా వీటిలో నాటు నాటు సాంగ్ విజేతగా నిలవడం ఖాయమని ధీమాగా ఉన్నారు మూవీ లవర్స్. మార్చి 12న హాలీవుడ్‌లోని డాల్బీ థియేటర్‌లో ఆస్కార్ అవార్డులను ప్రకటించనున్నారు.



## 18 పేజెస్‌లో డిఫరెంట్ రోల్‌లో అనుపమ

'కార్తికేయ 2'తో ప్యాన్ ఇండియా సక్సెస్‌ను అందుకున్న అనుపమ పరమేశ్వరన్.. మరోసారి నిఖిల్‌తో కలిసి నటించిన చిత్రం '18 పేజెస్'. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకుడు. జీఏ 2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మించిన ఈ చిత్రం డిసెంబర్ 23న విడుదలవుతోంది. ఈ సందర్భంగా అనుపమ చెప్పిన విశేషాలు.. 'ఫస్ట్ లాక్‌డౌన్ టైమ్‌లో సూర్య ప్రతాప్ ఈ కథ చెప్పారు. వినగానే ఎ÷-జగైటింగ్‌గా అనిపించి ఓకే చెప్పాను. 'కార్తికేయ 2'కి ముందే సైన్ చేశా. నిఖిల్‌తో ఈ రెండు సినిమాల జర్నీ చాలా హ్యాపీగా ఉంది. 'కార్తికేయ 2' బిగ్ హిట్ అవ్వడంతో మా పెయిర్‌కు మంచి పేరొచ్చింది. '18 పేజెస్' కూడా అలాగే నచ్చుతుంది. ఇప్పటివరకూ నేను నటించిన లవ్‌స్టోరీస్‌లో ఇది నా ఫేవరెట్ మూవీ. ఇందులో నేను పోషించిన 'నందిని' క్యారెక్టర్ చాలా టిపికల్‌గా ఉంటుంది. ఫేస్ బుక్, ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ట్రెండ్ నడుస్తున్న టైమ్‌లో వాటన్నింటికీ దూరంగా, అసలు మొబైలే వాడని ఓ ఇన్నోసెంట్ గర్ల్ క్యారెక్టర్‌లో నటించా. ఈ పాత్ర నా మనసుకు చాలా దగ్గరగా అనిపించింది. సుకుమార్ గారి 'రంగస్థలం'లో చాన్స్ మిస్ అయినప్పుడు బాధ పడ్డా. మళ్లీ ఇప్పుడు ఆయన బ్రెయిన్ నుండి పుట్టిన ఈ పాత్రలో నటించడం హ్యాపీ. అయన రైటింగ్స్‌లో ఇది సిగ్నేచర్ క్యారెక్టర్ అవుతుంది. ట్రైలర్‌లో చూసిన వాళ్లంతా ఆ క్యారెక్టర్ గురించి చాలా ఇంటరెస్ట్ చూపిస్తున్నారు. ప్యూర్ లవ్ స్టోరీ కనుక అందరికీ నచ్చుతుంది. ఈ సినిమా తరువాత రైటర్ లక్ష్మీభూపాల ప్రొడక్షన్‌లో 'మరీచిక', జయం రవితో సైరన్, అలాగే రవితేజ గారితో కార్తీక్ ఘట్టమనేని తీస్తున్న 'ఈగల్' చిత్రాలలో నటిస్తున్నా. హీరోయిన్‌గా ఉన్న కమిట్మెంట్స్ పూర్తయ్యాక డైరెక్షన్ చేస్తా. కొన్ని స్టోరీ లైన్స్ ఉన్నాయి. కచ్చితంగా వాటిలో మాత్రం నేను నటించను'.

## అభిమానుల్లో ఉత్కంఠ రేపుతున్న వీరసింహారెడ్డి పాటలు

సంక్రాంతికి బాలకృష్ణ సినిమా వస్తుండడంతో ఆయన అభిమానులు ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఒక్కో పాటను విడుదల చేస్తూ ఆ జోష్‌ను మరింత పెంచుతున్నారు 'వీరసింహారెడ్డి' టీమ్. గోపీచంద్ మలినేని డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ నుండి ఇటీవల విడుదల చేసిన 'సుగుణ సుందరి' సాంగ్ రికార్డు స్థాయి వ్యూస్ రాబడుతోంది. ప్రమోషన్‌లతో మరింత స్పీడు పెంచిన మేకర్స్.. మరో సాంగ్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. 'మా బావ మనోభావాలు' అంటూ సాగే ఈ పాటను డిసెంబర్ 24న మధ్యాహ్నం 3.19 నిముషాలకు విడుదల చేయబోతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. లేడీ డ్యాన్సర్స్ మధ్య బ్లాక్ బ్లేజర్, సన్ గ్లాసెస్‌తో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు బాలకృష్ణ. తమన్ కంపోజ్ చేసిన ఈ పాట 'సెన్సేషనల్ స్పెషల్ సాంగ్ ఆఫ్ ద ఇయర్'గా నిలుస్తుందని చెబుతున్నారు మేకర్స్. ఇక ఇప్పటికే

టాకీపార్ట్ పూర్తి కాగా.. త్వరలోనే చివరి పాటను చిత్రీకరించనున్నారు. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ దునియా విజయ్, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్నారు. జనవరి 12న సినిమా విడుదల కానుంది.








## ధమాకా స్టోరీ బాగా నచ్చింది: శ్రీలీల

'పెండ్లిసందడి'తో పరిచయమైన శ్రీలీల.. వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. రవితేజకు జంటగా ఆమె నటించిన చిత్రం 'ధమాకా'. త్రినాథరావు నక్కిన డైరెక్షన్‌లో టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించిన మూవీ 23న శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా 'శ్రీలీల' ఇలా ముచ్చటించింది. 'గతంలో 'హలో గురు ప్రేమకోసమే'లో ఓ హీరోయిన్ పాత్ర కోసం నన్ను సంప్రదించారు డైరెక్టర్ త్రినాథరావు. కానీ అది కుదరలేదు. తర్వాత 'పెళ్లి సందడి' విడుదలకు ముందు 'ధమాకా' స్టోరీ చెప్పారు. నాకు ఎంటర్‌టైనర్స్ ఎక్కువ ఇష్టం కనుక వెంటనే ఓకే చెప్పా. ఇందులో ప్రణవి అనే పాత్రలో కనిపిస్తా. డ్యుయల్ రోల్‌లో ఉన్న ఇద్దరు హీరోలను ఇష్టపడుతుంది. ముగింపు ఎలా వుంటుందనేది ట్విస్ట్. రవితేజ గారికి నేను పెద్ద ఫ్యాన్ ని. కిక్, విక్రమార్కుడు సినిమాలు ఎన్ని సార్లు చూశానో లెక్కలేదు. అయితే కలిసి నటించడానికి మాత్రం చాలా టెన్షన్ పడ్డా. అయితే ఆయన చాలా మోటివేట్ చేస్తారు. దాంతో కాన్ఫిడెన్స్‌తో పాటు కంఫర్ట్ వచ్చింది. డ్యాన్సులు చాలా ఎంజాయ్ చేస్తూ చేశాం. ఇక ప్రస్తుతం రామ్, వైష్ణవ్ తేజ్, నితిన్‌లకు జంటగా ఒక్కో సినిమా చేస్తున్నా. అలాగే బాలకృష్ణ గారి మూవీలో కూతురుగా నటిస్తున్నా. వారాహి ప్రొడక్షన్‌లోనూ ఒక మూవీ ఉంది. ఇంకొన్ని సినిమాలకు అనౌన్స్‌మెంట్స్ రావాల్సి ఉంది. ఇటు సినిమాలు చేస్తూనే మెడిసిన్ చదువుతున్నా. నేను బేసిగ్గా స్విచాన్ స్విచాఫ్ పర్సన్‌ని కనుక రెండింటినీ బ్యాలెన్స్ చేస్తున్నా'.




## రంగమార్తాండకు చిరు వాయిస్ ఓవర్

### చిత్రం విజయంపై ఆశలు పెట్టుకున్న కృష్ణవంశీ

గతం ఎంత ఘనంగా ఉన్నా ఇప్పుడు విజయాలు లేకపోతే చిత్రసీమలో ఎవరూ పట్టించుకోరు. ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ పరిస్థితి అలాగే ఉంది. ఇలాంటి సమయంలో ఈ దర్శకుడి ఆశలన్నీ రంగమార్తాండ సినిమాపైనే ఉన్నాయి. మరాఠీలో మంచి విజయం సాధించిన నట సామ్రాట్ సినిమాను తెలుగులో రంగమార్తాండ పేరుతో రీమేక్ చేస్తున్నాడు కృష్ణవంశీ. బ్రహ్మానందం, ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ లాంటి సీనియర్స్ ఇందులో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తికావడంతో ప్రమోషన్ మొదలుపెట్టాడు. దీనికోసం మెగాస్టార్ చిరంజీవిని తీసుకొచ్చాడు. చిరంజీవితో ముందు నుంచి కృష్ణవంశీకి మంచి అనుబంధం ఉంది. కృష్ణవంశీ ఫామ్ లో లేని సమయంలో కూడా రామ్ చరణ్ తో గోవిందుడు అందరివాడేలే సినిమా చేసే అవకాశం ఇచ్చాడు. మళ్లీ ఇప్పుడు రంగమార్తాండ సినిమా కోసం నేనొక నటుడుని.. అంటూ సాగే షయరీకి వాయిస్ ఓవర్ ఇచ్చాడు మెగాస్టార్. 4 నిమిషాలకు పైగా ఉన్న ఈ కవితకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. ఎన్నో చిత్రాలకు చిరంజీవి వాయిస్ ఓవర్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తాజాగా దర్శకుడు కృష్ణవంశీ కోసం ఆయన మరోసారి తన గళాన్ని వినిపించారు. థియేటర్ ఆర్టిస్టుల జీవితం ఆధారంగా కృష్ణవంశీ రూపొందిస్తోన్న చిత్రం 'రంగమార్తాండ'. ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ, బ్రహ్మానందం లీడ్ రోల్స్ చేస్తున్నారు. ఇళయరాజా సంగీతం అందించారు. ఈ సినిమా కోసం లక్ష్మి భూపాల రాసిన 'నేనొక నటుడ్ని' అనే షాయరీకి తన గొంతుతో ప్రాణం పోశారు చిరంజీవి. ' నేనొక నటుడ్ని, చప్పట్లను భోంచేస్తూ, ఈలలను శ్వాసిస్తూ, అనుక్షణం జీవించే అల్పసంతోషిని నేను, మీ అంచనాలు దాటే ఆజానుబాహుడ్ని, సంచలనాలు సృష్టించే మరో కొత్త దేవుడ్ని, రాబోయే కాలంలో రాయబోయే చరిత్ర నేను, పూటపూటకూ రూపం మార్చుకునే అరుదైన జీవిని నేను' అంటూ సాగిన షాయరీ ఓ నటుడి జీవితానికి అక్షర రూపం ఇచ్చినట్టుగా సాగింది. ముఖ్యంగా చిరంజీవి లాంటి నటుడి జీవితానికి దగ్గరగా అనిపించింది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in